# 17

# “ద్రోహము!” అని అరచిన, ద్రోహము చేసిన రాణి

## యూదా రాణియైన అతల్యా

## (2 రాజులు 11:1-16, 20)

బైబిలు “సమానావకాశములు” కలిగిన పుస్తకం. అది ఏవిధమైన పాపిని గురించైనా చెబుతుంది. ఇశ్రాయేలు రాజులలో పాపుల గురించి, యూదా రాజుల పాప స్వభావాన్ని గూర్చి మరియు పాపము చేసిన అన్యజాతులను గూర్చి మనం చదువుతాము. బైబిలు ప్రజలలో పాపులైన ప్రతి దేశం, జాతి, సాంఘీక స్థాయి గురించి వివరిస్తుంది. అదే విధంగా, పాపం చేసిన వారు పురుషులు మాత్రమే కాదు అని కూడ లేఖనాలు స్పష్టపరుస్తున్నాయి. పాపులుగా స్త్రీలు కూడ ప్రత్యక్షపరచబడ్డారు. మనం భక్తిహీనులైన ఇశ్రాయేలు యూదా రాజుల గూర్చి ధ్యానిస్తూ ఉండగా, వారందరికన్నా దుష్టురాలైన ఒక రాణి మనకు తారసపడుతుంది. ఆమె పేరు “అతల్యా.” ఆమె యూదాకు 7వ రాణియై, సుమారు క్రీ.పూ. 841 నుండి 835 వరకు పరిపాలించింది మరియు ఆమె కథ చెప్పవలసిన అవసరం ఉంది.

### ఆమె చెడ్డ కుటుంబము

**ప్రసిద్ధ చెందిన ఆమె తల్లి మరియు తండ్రి:**
**రాజైన అహాబు మరియు రాణియైన యెజెబెలు**

అతల్యాను గురించిన మొదటి సంగతి మనం గుర్తించేదేమంటే, ఆమె రాజు మరియు రాణి యొక్క కుమార్తె – దుష్టుడైన ఇశ్రాయేలు రాజు అహాబు మరియు అతని భార్య దుష్టరాణియైన యెజెబెలు యొక్క కుమార్తె.[1] ఇది అహాబుకు రాజైన మరియు అతని తండ్రియైన ఒమ్రీకి మనుమరాలని తెలియజేస్తుంది. కాబట్టి ఆమె రాజ ప్రసాదములో పెంచబడి, బహుశ ప్రభుత్వపు విశేషాధికారాలన్ని అనుభవించి ఉండవచ్చును.

అంతకంటె, గుర్తింప వలసిన విషయమేమంటే, బయలు ఆరాధనకు సమర్పించుకొన్న యెజెబెలు ప్రభావము క్రింద ఆమె పెంచబడెనను వాస్తవం. ఆమె తన తల్లి అధిక శాతం ప్రజలు అబద్ధ దేవుని అనుసరించే వరకు ఉత్తర రాజ్యములో బయలు ఆరాధనను విధించటం, దేవుని ఆరాధికులను హింసించటం, దేవుని ప్రవక్తలను చంపించటం, చూచి ఉంటుంది. ఒక వేళ నిజాయితీ పరుడైన నాబోతు తన ద్రాక్షతోట అహాబుకు అమ్ముటకు తిరస్కరించినందుకు, యెజెబెలు అతని మరణానికి కారకురాలవటం కూడ ఆమె చూచే ఉంటుంది. ఇంటి వద్ద ఆమె ప్రభావాలు అవి. విచారకరమైన సంగతేమంటే, ఆమె తన తల్లిలా అయ్యింది.

### ఆమె ప్రసిద్ధ భర్త: రాజైన యెహోరాము

అతల్యాను గురించి తరువాత మనం తెలుసుకొనే వాస్తవం, ఆమె రాజుగారి భార్య అయ్యింది. యూదా మంచి రాజైన యెహోషాపాతు, ఉత్తర దక్షిణ రాజ్యాల మధ్య శాంతిని స్థాపించుటకు, తన కుమారుడైన యెహోరాము (యోరాముగా కూడ తెలుసు)కు ఉత్తర రాజ్యపు రాజైన అహాబు మరియు యెజెబెలు కుమార్తెయైన అతల్యాకు మధ్య వివాహాన్ని ఏర్పాటు చేసాడు. యెహోషాపాతు నిజంగా శాంతిని సాధించాడు కాని వారి బంధుత్వము అతని దేశము యొక్క నాశనానికి కారణమయ్యింది.

యెహోరాము భార్యగా, ఇశ్రాయేలు దేశములో తన తల్లి యెజెబెలు ఏమి చేసిందో అతల్యా యూదాలో అదే చేసింది. దక్షిణ రాజ్యము కూడ అబద్ధ దేవుని ఆరాధనలో నింపబడు వరకు బయలు ఆరాధనను ఆమె వ్యాప్తి చేసింది. రెండవ రాజులు ఆమెభర్త పరిపాలనను క్రింది మాటలలో వివరించింది:

> అహాబు కుమారుడును ఇశ్రాయేలు వారికి రాజునైన యెహోరాము ఏలుబడిలో అయిదవ సంవత్సరమందు యెహోషాపాతు యూదా రాజైయుండగా యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలనారంభించెను. అతడు ఏలనారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడై యుండి యెరూషలేమునందు ఎనిమిది సంవత్సరములు ఏలెను. ఇతడు అహాబు కుమార్తెను పెండ్లి చేసుకొని యుండెను గనుక అహాబు కుటుంబికులవలెనే ఇతడును ఇశ్రాయేలు రాజులు ప్రవర్తించినట్లు ప్రవర్తించుచు యెహోవాదృష్టికి చెడుతనము జరిగించెను (8:16-18).

అతల్యా కేవలము తన తల్లి యెజెబెలు అడుగుజాడలను అనుసరిస్తుంది.

ఒకవేళ, అది చేధించలేని నియమం కానప్పటికి, సాదారణంగా పిల్లలు తమ తలిదండ్రుల అడుగుజాడలను అనుసరిస్తారని మనం గర్తుంచుకోవాలి. కాబట్టి మంచి తలిదండ్రులు వారెలా జీవిస్తున్నారో, వారి పిల్లలు వారికిలా సరిగా ఉంటున్నారో లేదో జాగ్రత్తగా తెలుసు కోవాలి!

రాజు భార్యగా అతల్యా యొక్క ఉన్నతి తన భర్త యెహోరాము మరణముతో ముగింపునకు వచ్చింది. అతని స్థానములో అతని కుమారుడు అహజ్యా రాజయ్యాడు (8:24).

### ఆమె ప్రసిద్ధ కుమారుడు: రాజైన అహజ్యా

యూదా రాజైన యెహోరాము మరణించినప్పుడు అహజ్యా రాజయ్యాడు, అతల్యా పట్టపు దేవి అయ్యింది, ఇది గొప్ప అధికారముతో కూడుకొన్న స్థితిగా స్పష్టమవుతుంది. ("9వ శతాబ్దపు ఇశ్రాయేలు మరియు యూదా రాజు కుటింబికుల తరువాత వచ్చిన రాజులు మరియు అంతర్వివాహాలు" అను చార్టును చూడు.) రెండవ రాజులు గ్రంథకర్త అహజ్యా పరిపాలనను వివరిస్తూ క్రొత్త నిర్వాహణలో ఆమె ప్రభావమును గుర్తించాడు:

> అహజ్యా యేలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్లవాడై[2] యుండి యెరూషలేములో ఒక సంవత్సరము ఏలెను. అతని తల్లి పేరు అతల్యా; ఈమె ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ కుమార్తె. అతడు అహాబు కుటుంబీకుల ప్రవర్తనను అనుసరించుచు. వారి వలెనే యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను; అతడు అహాబు ఇంటి వారికి అల్లుడు[3] (8:26, 27).

పట్టపుదేవిగా, అతల్యా యూదా మీద చెడు ప్రభావము చూపుటకు ప్రారంభించెను. అహజ్యా పాలన కొద్ది కాలము మాత్రమే నిలిచింది. అతడు అతని మామ ఇశ్రాయేలు రాజైన యెహోరాము యెహూ చేత రాజకీయ హత్య కావింపబడక మునుపు, అతడు కేవలం ఒక సంవత్సరం మాత్రమే పరిపాలించాడు. దేవుడు అహాబు రాజ వంశీకులను నాశనం చేస్తున్నాడు కాబట్టి వారు మరణించారు.

### ఆమె దుష్ట పాలన

ఆమె కుమారుడు అహజ్యా చంపబడినప్పుడు, అతల్యా తానే సింహాసనమును ఆక్రమించింది. బలత్కారంగా ఆమె యూదా రాణి – పాలకురాలయ్యింది – హెబ్రీ రాజ్యాలపై పరిపాలనా కాలమంతటిలో ఆమె ఒక్కతే రాణి. “అహజ్యా తల్లియైన అతల్యా తన కుమారుడు మృతి పొందెనని తెలుసుకొని లేచి రాజకుమారులందరిని నాశనము చేసెను” (11:1).[4] అయినప్పటికి, చంపబడకుండ అహజ్యా కుమారులలో ఒకడు తప్పించుకొనినట్లు గ్రంథం కొనసాగిస్తుంది (11:2, 3). “రాజకుమారుల” నందరిని చంపుటలో, అతల్యా తన తల్లి వలె నిర్ణయాత్మక క్రియలు జరిగించేదిగాను, దయలేనిదిగాను తన్నుతాను నిరూపించుకొంది. తరువాత మనం అతల్యా ఆరు సంవత్సరములు పరిపాలించినట్లు చదువుతాము (11:3). ఆమె పరిపాలనను గూర్చి లేఖనాలు ఏమి చెబుతున్నాయో వాటిని గూర్చి రెండు ముఖ్యమైన గమనికలు చూడాలి.

(1) అతల్యా యొక్క దౌర్జన్య పూరిత హత్యల గూర్చిన వాస్తవం మనలను విస్మయానికి గురి చేస్తుంది. ఆమె చంపిన వారిలో ఉన్నవారు తన సొంత మనమళ్లే!

(2) మనకు స్పష్టంగా అర్థమయ్యే మరొక వాస్తవం, ప్రేరేపింపబడిన గ్రంథకర్త ఆమె పరిపాలనను గూర్చి ఏమీ వ్రాయలేదు. యూదాను ఆమె ఆరు సంవత్సరాలు పరిపాలించింది కాని, ఆమె ఏమీ చేయలేదని – మంచి అనేదేమి చేయలేదని వ్రాయబడిన దానిని బట్టి తెలుస్తుంది. ఆమె మరణం తరువాత ప్రజలు “అప్పుడు దేశపు జనులందరును బయలు గుడికి పోయి దానిని పడగొట్టి దాని బలపీఠములను ప్రతిమలను చిన్నాభిన్నములు చేసి, బయలునకు యాజకుడైన మత్తానును బలిపీఠములు ముందర చంపివేసిరి” (11:18). అతల్యా తన పరిపాలనలో, తన ప్రేరేపణతో తన భర్త, తన కుమారుని ద్వారా స్థాపింపబడిన బయలు ఆరాధనను వ్యాప్తి చేయు పనిలో ఉంది. 2 రాజులు రచయిత ఆమె చేసిన శ్రేష్ఠమైనదేది వ్రాయుటకు కనిపించలేదు.

### ఆమె మనుమడు కాపాడ బడ్డాడు

అతల్యా పరిపాలన యొక్క కథ ముగింపు యెహోరాము కుమార్తె “అహజ్యా సహోదరి” అయిన “యెహోషెబ” ద్వారా జరిగిన శూర క్రియలతో ప్రారంభమవుతుంది (11:2). ఆమె అహజ్యా సహోదరి అయినట్లయితే, ఆమె అతల్యా కుమార్తె కూడ అయి ఉండాలి.[5] ఏదేమైనా, ఆమె రాణి యొక్క దుర్మార్గపు క్రియలతో కొనసాగుటకు తిరస్కరించింది. అతల్యా, యెహోరాము మరియు అహజ్యా (మరియు దావీదు రాజు) మగ సంతానమంతటిని చంపుతుండగా, యెహోషెబ “అహజ్యా కుమారుడైన యోవాషును[6] [యెహోయాషు అని కూడ పిలువబడ్డాడు], హతమైన రాజకుమారులతో కూడ చంపబడకుండ అతనిని రహస్యముగా తప్పించెను గనుక

వారు అతనిని అతని దాదిని పడక గదిలో అతల్యాకు మరుగుగా ఉంచియుండుట చేత అతడు చంపబడకుండెను" (11:2). మరో విధంగా ఆమె దావీదు సంతానములో మిగిలినొక మగవాని జీవితమును కాపాడింది!

దేవుని ప్రణాళిక ప్రకారము – లోకమంతటికి ఎవరి ద్వారా రక్షణ వస్తుందో – ఆ మెస్సీయా – దావీదు సంతానములో జన్మింపవలెనని మనం గుర్తించుకోవాలి. ఈ సందర్భములో, సాతాను అతల్యాను ఒక సాధనముగా వాడుకొని, మానవ రక్షణ కొరకైన దేవుని ప్రణాళికను కాదని, దావీదు సంతానమును తుడిచిపెట్టుటకు చాలా దగ్గరగా వచ్చాడు. యెహోషెబ అను స్త్రీ యొక్క శూర కార్యము తప్ప, అతడు జయమొందేవాడే! ఆమె చేసినది అప్పుడు ఆ దేశానికి ప్రాముఖ్యమైనది, అయితే అది నిత్య ఫలితం కలిగి ఉంది: మానవ జాతిని రక్షించు దేవుని ప్రణాళిక విజయవంతంగా సంపూర్తి యగుటకు అది సహాయపడినది!

యెహోషెబ ఆమె మేనల్లుడైన యోవాషు జీవితమును కాపాడినది. అతల్యా యూదాను పరిపాలిస్తుండగా ఆరు సంవత్సరములు ఆమె అతనిని దాచినట్లు గ్రంథం చెబుతుంది (11:3). ఆ కాలం ముగుస్తున్న సమయంలో, మరొక పరాక్రమముగల వ్యక్తి, "యాజకుడైన యెహోయాదా"[7] రంగస్థలం మధ్యలో కనిపిస్తాడు. యెహోయాషు తరువాత యూదా రాజవుటకు యెహోయాదా మార్గాన్ని సుళువు చేసాడు, తరువాత బాలుడైన రాజు యువకుడయ్యేవరకు అతనిని నడిపించాడు.

### ఆమె మనుమడు కిరీటము ధరించుట

రెండవ రాజులు ప్రకారము, యెహోయాషును సింహాసనముపై ఉంచుటకు రాజ్యాధికారమును కూల ద్రోయు పనిని యెహోయాదా నిరివర్తించాడు. అతడు మొదట, దేశంలోని ఇతర "నాయకులతో ప్రమాణం చేయించాడు" అప్పుడు "రాజకుమారుని" వారికి కనుపరిచాడు (11:4). దావీదు ఒకడు ఇంకా బ్రతికి ఉన్నాడని తెలుసుకొని వారు సంతోషించి ఉంటారు! (1) యువరాజు కాపాడబడునట్లు మరియు (2) యెహోయాషు రాజు అని ప్రకటించునప్పుడు జన సమూహం క్షేమముగా ఉండునట్లు, చూచుకొనుటకు "సైనికులను" ఏర్పాటు చేయు క్రమమును యెహోయాదా నిర్వహించాడు (11:5–8). అప్పుడు తన ప్రణాళికలను కొనసాగించాడు. యెహోయాషు ఎక్కడ కిరీటం ధరించబోతున్నాడో (11:9, 10), ఆ దేవాలయం చుట్టు ప్రక్కల వారి వారి స్థలములలో అతని ఆయుధ ధారులైన సైనికులు (11:11) ఉన్నారు. "అప్పుడు యాజకుడు [యెహోయాదా] రాజకుమారుని బయటకు తోడుకొనిపోయి అతని తల మీద కిరీటమునుపెట్టి, ధర్మశాస్త్ర గ్రంథమును అతని చేతికిచ్చిన తరువాత వారు అతని పట్టాభిషిక్తునిగా చేసి చప్పట్లు కొట్టి – రాజు చిరంజీవి యగునుగాకని చాటించిరి!" (11:12). అదెంత గొప్ప సందర్భం! భయంకరమైన అతల్యా స్వాధీనం నుండి విడిపింపబడినందుకు మరియు యూదా సింహాసనముపై మరలా దావీదు సంతతి వాడు ఉంచబడటం చూచి యూదులు సంతోషించి ఉంటారు!

ఈ కార్యాలన్ని కూడ అతల్యాకు తెలియబడకుండానే జరిగింపబడ్డాయి. ఆమె గడబిడ శబ్దాలు విన్నప్పుడు, దేవాలయమునకు పరిగెత్తె ఏమి జరిగిందో తెలుసు కొన్నది. "రాజు ఎప్పటి మర్యాద చొప్పున ఒక స్తంభము దగ్గర నిలుచుటయు, అధిపతులను బాకా ఊదువారును రాజు నొద్ద నిలువబడుటయు, దేశపు వారందరును సంతోషించుచు శృంగధ్వని చేయుటయు

చూచి తన వస్త్రములను చింపుకొని – ద్రోహము ద్రోహము అని కేక వేయగా" (11:14) అని గ్రంథం చెబుతుంది.

**ఆమె విషాదాంతమైన ముగింపు**

అతల్యా పరిపాలనను గూర్చి బైబిలు మనకు కొద్దిగా తెలియజేస్తుంది, అయితే, ఆమె పరిపాలన ఎలా అంతమయ్యింది, మరియు ఆమె చనిపోయిన విధానాన్ని గూర్చి చెప్పుటకు చాలా ఉంది. ఆమె పతనం మరియు మరణానికి సంబంధించిన వృత్తాంతం 2 రాజులు 11లో కనుగొనబడినది. అది ఒక నాటకీయ కథ!

"ద్రోహమని" అతల్యా అరచిన అరుపులు ఆమె పక్షంగా ఉండు వారినెవరిని సంపాదించలేదు. యెహోయాదా ఆజ్ఞానుసారం, అతల్యా దేవాలయం బయటకు కొనిపోబడి చంపబడినది, ఆమెను అనుసరించిన వారు – అనగా ఆమె పక్షము వహించిన వారు కూడ చంపబడ్డాడు (11:15, 16). అప్పుడు ప్రజలు (1) "యెహోవా ప్రజలుగా ఉంటామని" దేవునితో నిబంధన చేసిరి, (2) బయలు బలిపీఠములను ప్రతిమలను పడగొట్టారు, (3) యెహోయాషును సింహాసనముపై కూర్చుండ బెట్టారు మరియు (4) "రాజనగరు దగ్గర అతల్యాను ఖడ్గము చేత చంపిన తరువాత (11:17–20) వారు సంతోషించిరి." దుష్ట రాణియైన అతల్యా పరిపాలన మరియు జీవితము యొక్క కథ ఆ విధంగా ముగిసింది.

**మన కొరకు పాఠాలు**

అతల్యా కథలో అనేక వాస్తవాలు మనం గమనించవచ్చును.

*"పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమీయులకు 6:23 చూడు) అని మనం గుర్తుచేయబడుతున్నాము.* పాపులు శిక్షింపబడతారు!

*క్లిష్ట పరిస్థితులలో కూడ, దేవునిముందు జాగ్రత్త మనపట్ల పనిచేస్తుందని తెలిసికోవచ్చును.* దేవుని ప్రణాళికలను సాతానుడు భంగపరుచుటకు ప్రయత్నిస్తాడని దేవుడు ఎరిగియున్నాడు, మరియు మిగిలిన రాజకుమారులందరూ నాశనం చేయబడుతున్నప్పుడు, దేవుడు ముందుగానే యెహోయాషును రక్షించే ఏర్పాట్లు చేసాడు. జోసెఫ్ పార్కర్ ఈ సూచనను చేసాడు.

> అతల్యా క్రియల ద్వారా దైవ ఉద్దేశం ప్రక్కన పెట్టబడినదని ఊహించకు ...
> యెరూషలేము ఎల్లప్పుడు దావీదు కొరకు ఒక దీపముంటుందని దేవుడు వాగ్దానం చేసాడు. కొన్నిసార్లు దీపం చాలా చిన్నదిగా ఉంటుంది. బాలుడైన యెవాషు [యెహోయాషు] విషయంలో అది చిన్న అగ్ని కణముగా తగ్గించబడినది; అయితే దేవుని దీపం, అతల్యా ఎంత భయంకరంగా ఊదినా ఆ దీపాన్ని ఆర్పలేదు. దేవుని వాక్యము నిరంతరము నిలుచును.[8]

*ఇతరులు చేస్తున్నారని మనం నిందించే అవే పాపాలు పట్ల మనం కూడ అపరాదులుగా మారవచ్చును.* ముఖ్యంగా, అతల్యా "ద్రోహము!" అని అరవటం మనం గమనించ కోరుకుంటాము. తన స్వాధీనములో ఉన్నవారు తనను తిరస్కరించి, వేరొకరిని సింహాసనముపై ఉంచుట ఆమె చూచినప్పుడు, ఆమె ద్రోహం చేస్తున్నారని వారిని

నిందించింది. అయితే, రాణి అవుటకు ఆమె ఏమి చేసింది? సింహాసనానికి న్యాయబద్ధమై వారసులను చంపి, ఆమె సింహాసనాన్ని ఆక్రమించింది. అది ద్రోహం కాక మరేమిటి? ద్రోహం చేసిన రాణి "ద్రోహం!" అని అరచింది.

ఏలీయా బయలు ప్రవక్తలతో పోటీకి దిగకముందు, అహాబు ఏలీయాను కలిసి, "ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువాడవు నీవే కావాయని అతనితో" (1 రాజులు 18:17) అనకముందు, నాకొక సందర్భము గుర్తుకు వస్తుంది. ఏలియా ఇలా ప్రతిస్పందించాడు, "అతడు – నేను కాను, యెహోవా ఆజ్ఞలను గైకొనక బయలుదేవత ననుసరించు నీవును, నీ తండ్రి ఇంటివారును ఇశ్రాయేలు వారిని శ్రమపెట్టువారై యున్నారు" (18:18). నిజంగా ఇశ్రాయేలీయులను శ్రమ పెట్టువాడు అహాబు, కాని ఏలీయాను శ్రమపెట్టువాడుగా చూసాడు. అలాగే, యూదా రాణియైన అతల్యా, దేవుని నుండి తొలగిపోవుట ద్వారా, రాజ్యాన్ని తీసుకొనుట ద్వారా ద్రోహం చేసి, ఇతరులు ద్రోహం చేసారని చెప్పే సాహసం చేసినది!

ఇప్పుడు కూడ ఇలాంటి సంగతి జరుగుతుంది. ప్రజలు తరచూ ఇతరుల జీవితాలలో చూచే పాపాలను వారే చేస్తూ ఉంటారు. అబద్ధికులు అబద్ధం చేస్తున్నారని నిందించి పట్టబడకుండ తప్పించుకొనుటకు ప్రయత్నిస్తారు. కొందరు ఇతరులు దురభిమానం లేక పక్షపాతం చూపుతున్నారని నిందించి, వారు ఎవరినైతే పక్షపాతం చూపారని నిందించారో, వారిపై వీరి పక్షపాతాన్ని ప్రదర్శిస్తారు. అదే విధంగా, యేసు, వాళ్ళే పరమ పాపులైయుండి, ఇతర పాపుల వైపు తమ వ్రేళ్ళు చూపించే యూదా నాయకులను ఎదుర్కొన్నాడు.

ఇతరులు పాపం చేసారని నిందించే ప్రజలు తామే ఆ పాపం చేస్తున్నారను వాస్తవం నుండి మనమేమి నేర్చుకొన్నాము?

(1) ఇతరులు ఆ తప్పు చేస్తున్నారని నిందించే మనం అవే తప్పులు చేయకూడదు! "పక్షపాతం చూపిస్తున్నారు అని నేను అనుకొంటున్న వారిపట్ల నేను పక్షపాతం చూపిస్తున్నానా? వారు ప్రేమించుట లేదు అని నేననుకొనే వారి పట్ల నేను ప్రేమ లేకుండ ఉన్నానా? వారు పాపులు అని నేననుకొనే వారిపట్ల నేను పాపం చేస్తున్నానా?" అని మనలను మనం అడుగుకోవాలి.

(2) అలాంటి ప్రవర్తనను తప్పించుకొనుటకు మనం యేసు మార్గ దర్శకులను అనుసరించాలి:

> మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలువబడును. నీ కంటిలోనున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలోనున్న నలుసును చూచుట యేల? నీ కంటిలో దూలముండగా, నీవు నీ సహోదరుని చూచి–నీ కంటిలో నున్న నలుసును తీసివేయనిమ్మని చెప్ప నేల? వేషధారీ, మొదట నీ కంటిలో నున్న దూలమును తీసివేసికొనుము, అప్పుడు నీ సహోదరుని కంటిలోనున్న నలుసును తీసివేయుటకు నీకు తేటగా కనబడును (మత్తయి 7:1–5).

ఇతరులను మనం నిందించకముందు – "ద్రోహం!" అని మనం అరవక ముందు – మనం ఖండిస్తున్న అవే పాపాలను మనం చేస్తున్నామేమో మనలను మనం చూచుకోవాలి.

*స్త్రీ పురుషులకు సమానావకాశాలు ఉంటాయని దేవుడు నమ్ముచున్నాడు.* స్త్రీ పురుషులిరువురు పాపము చేయుటకు శోధింపబడతారు. వారు పాపం చేసినప్పుడు,

స్త్రీ పురుషులిద్దరూ వారి పాపాలను సమాన బాధ్యత వహించాలి; మరియు దేవుడు స్త్రీ పురుషులిద్దరికి వారి పాపములను బట్టి శిక్ష విధిస్తాడు. తీర్పు రోజున "నీవు పురుషుడివా?" అనే ప్రశ్న ఉండదు. అయితే, "నీవు స్త్రీ వైనా, పురుషుడువైనా – రక్షణ కోసం యేసు వైపునకు తిరిగావా?" అనే ప్రశ్న ఉంటుంది.

పురుషులు వలెనే స్త్రీలు కూడ పాపము చేయుటకు ఎన్నుకొని తప్పిపోవచ్చును, వారు రక్షింపబడుటకు సమానంగా అర్హులు పౌలు ఇలా వ్రాసాడు, "ఇందులో యూదుడని గ్రీసు దేశస్తుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసు క్రీస్తు నందు మీరందరును ఏకముగా ఉన్నారు" (గలతీయులకు 3:28). స్త్రీ పురుషుల మధ్య తేడా లేదని ఆయన నటించటం లేదు, కాని ఆయన స్త్రీ పురుషులు ఒకే రకంగా రక్షింపబడతారని చెబుతున్నాడు – మరియు ఒకసారి వారు రక్షింపబడితే దేవుని యెదుట వారికి సమానస్థితి ఉంటుంది. క్రీస్తులో రక్షింపబడిన స్త్రీ పురుషులిద్దరూ దేవుని పిల్లలు అవుతారు!

నీవు స్త్రీవో, పురుషుడివో, ఎవరివైనా కాని, నీ జీవితం మంచిది గాని చెడుగాని, దేవుని ద్వారా నీవు రక్షింపబడు అవకాశం ఉంది! దేవుని రక్షణ బహుమానాన్ని అంగీకరించుటకు, యేసునందు విశ్వాసముంచుము (యోహాను 8:24), నీ పాపములనుండి పశ్చాత్తాపపడుము (లూకా 13:3), నీ విశ్వాసాన్ని ఒప్పుకో (మత్తయి 10:32) మరియు పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము (అపొస్తలుల కార్యములు 2:38).

---

సూచనలు

[1]అతల్యా అహాబు యెజెబెలుల కుమార్తె అని బైబిలు గ్రంథం ప్రత్యేకంగా చెప్పటం లేదు. "అహాబు యెజెబెలులతో అతల్యా యొక్క సరైన సంబంధము విషయంలో పండితులు రకరకాలుగా వాదించి, వివిధ ముగింపులు పలికారు" (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary*, vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 203-4). పాఠం ఆకరిలో ఉన్న "అతల్యా ఎవరు?" అనేదానిని చూడు. [2]2 దినవృత్తాంతములు 22:2 KJVలో అహజ్యా రాజయినప్పుడు 42 సంవత్సరముల వాడని వ్రాయబడినది. అక్కడ 42 సంవత్సరములు అనేది శాస్త్రుల తప్పు యొక్క ఫలితమని వ్యాఖ్యానకర్తలు అంగీకరించారు. NASB 2 దినవృత్తాంతములు 22:2లో 22 సంవత్సరములు అని ఉంది. [3]యూదా రాజైన అహజ్యా అహాబు అల్లుడు కాదు, ఎందుకంటే, అతని తల్లి అహాబు కుమార్తె. ఒక వ్యాఖ్యాన కర్త, అల్లుడు అంటె అక్షరార్థంగా తీసుకోవలసిన అవసరంలేదు. ఎందుకంటే అతని తండ్రి అహాబు అల్లుడవుట వలన అని వ్రాసాడు. అప్పుడు కుమారుడు "అహాబు ఇంటికి అల్లుడు" అని చెప్పబడినది. (John William Wevers, "The Second Book of the Kings," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon [Nashville: Abingdon Press, 1971], 200; నొక్కి చెప్పింది నాది.) ఈ భాగము యొక్క సూచన, యూదా రాజులు వివాహం ద్వారా అహాబు ఇంటివారితో సంబంధం కలగియున్నారని స్పష్టం చేస్తుంది. [4]అతల్యా సింహాసనాన్ని ఎందుకు తీసుకొంది? ఒక వేళ ఆమె అధికారానికి దాసోహమై ఉంటుంది. లేక ఆమె ఎప్పుడూ రాజరికములో ఉండుట వలన, పరిపాలించు విశేషాధికారం ఆమెకు ఉందని అనుకొని ఉంటుంది. ఆమె బయలును వ్యాప్తి చేయటానికి అవకాశం కొరకు ఎదురు చూస్తుంది. [5]మరొక సాధ్యత ఏమంటే, అతల్యా కాకుండ వేరొక భార్య ద్వారా యెహోషెబ యెహోరము కుమార్తె అయి ఉంటుంది. ఆ రోజులలో రాజులు ఒకరికన్న ఎక్కువమంది భార్యలను లేక భార్య "ఉపపత్నులని" పిలువబడిన ఇతరులను కలిగియుండుట సాధారణం. యెహోషెబ అతల్యా కుమార్తె కానట్లయితే, ఆమె అహజ్యా యొక్క (సవతి) సహోదరి అవుతుంది. [6]ఈ సమయములో యెహోయాషు బాలుడు, ఎందుకంటే, ఆయన అతల్యా పరిపాలనలో "ఏడవ సంవత్సరమునందు" (11:4), అతల్యా పదభ్రష్టురాలై, యెహోయాషు రాజైనప్పుడు అతడు ఏడు సంవత్సరముల వాడు (11:21). [7]యెహోయాదా, యెహోషెబ లేక యెహోషబతును వివాహం చేసుకొన్నాడు (2 దినవృత్తాంతములు 22:11). కథలో ఇద్దరు నాయకులు భార్య భర్తలు జత. [8]Joseph Parker, "Athaliah," in *Bible Characters,* by Dwight Lyman Moody, T. De Witt Talmage, and Joseph Parker (Chicago: Thomas W. Jackson Publishing Co., 1902; reprint Grand Rapids, Mich.: Zondervan Publishing House, n.d.), 326.

## అతల్యా ఎవరు?

అతల్యా సాధారణముగా అహాబు యెజెబెలుల కుమార్తె అని అనుకొనబడుతుంది,[1] అయితే లేఖనాలలో ఉన్న సూచనలు వేరే సాధ్యతలను సూచిస్తున్నాయి. 2 రాజులు 8:18 ఆమె "అహాబు కుమార్తె" అని మాత్రమే గుర్తించుట వలన మరియు 2 దినవృత్తాంతములు 21:6 ఆమెను "అహాబు కుమార్తె" అని పిలుస్తుంది, కాబట్టి ఆమె అహాబు కుమార్తెయే గాని యెజెబెలు కుమార్తె అయి ఉండదు.

అతల్యా కుమారుడు అహజ్యా పుట్టిన తారీఖుపై ఆధారపడి, "ఆమె అహాబు యెజెబెలు కుమార్తె అయి ఉండదని జాన్ బ్రైట్ లెక్కించాడు. వారు అంతకు ముందు పది సంవత్సరాల క్రితం వివాహం చేసుకొని ఉంటారు." "ఆమె ఒకవేళ అహాబు (సవతి) సోదరి అయి ఉండవచ్చును లేక ఒమ్రీ సింహాసనాన్ని పొందకముందు పుట్టిన కుమార్తె" అను ముగింపునకు అతడు వచ్చాడు.[2]

"అతల్యా ఒమ్రీ మనుమరాలని" NASB సూచిస్తూ ఉండగా 2 రాజులు 8:26లో మరియు 2 దినవృత్తాంతములు 22:2లో "ఒమ్రీ కుమార్తె" అని KJV ఈ వచనాలలో చెబుతుంది. అసలు హెబ్రీ "కుమార్తె"కు కలిగియున్న మాటనే "కుమారునికి," కూడ కలిగియున్నది. దాని అర్థం కేవలం "వంశస్థుడని." అతల్యా "ఒమ్రీ కుమార్తె అయిఉండి, ఆమె సహోదరిని రాజప్రసాదంలో యౌవ్వన అనాథగా పెంచబడి యుండవచ్చును" అని జాన్ గ్యారి చెప్పాడు.[3]

అతల్యా యెజెబెలు కుమార్తె అయినా కాకపోయినా, ఆమె ఆ దుష్టరాణి చేత ప్రభావితురాలై ఆమె అభ్యాసాలను అనుకరించినది. అతల్యా భర్తయైన యెహోరాము గూర్చి మనకు యిలాగు చెప్పబడింది, "అతడు అహాబు కుమార్తెను పెండ్లి చేసుకొని అహాబు సంతతివారు నడిచిన ప్రకారముగా ఇశ్రాయేలు రాజుల మార్గమందు నడచెను; అతడు యెహోవా దృష్టికి ప్రతికూలముగా ప్రవర్తించెను" (2 దినవృత్తాంతములు 21:6).

---

సూచనలు

[1]C. F. Keil and F. Delitzsch, *The Books of the Kings,* trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 338. ("9వ శతాబ్దపు ఇశ్రాయేలు మరియు యూదా రాజు కుటింబికుల తరువాత వచ్చిన రాజులు మరియు అంతర్వివాహాలు" అను చార్టును చూడు.) [2]John Bright, *A History of Israel* (Philadephia: Westminster Press, 1959), 222, n. 41. [3]John Gray, *I & II Kings,* 3d ed., rev., Old Testament Library (London: SCM Press, 177), 534.